# తెలుగు చరిత

ప్రపంచ తెలుగు సమాఖ్య త్రైమాస పత్రిక

సంపుటి: 15 జనవరి - జూన్ 2020 సంచిక : 1 & 2

Annual ₹ 60 Single Copy ₹ 15


## మహనీయుని మహాప్రస్థానం

(ది కెసిపి లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్, ప్రపంచ తెలుగు సమాఖ్య పూర్వ అధ్యక్షులు డా॥ వి.ఎల్. దత్తు గారి అంతిమ యాత్ర)













TELUGU CHARITHA

World Telugu Federation Quarterly Journal - 1st & 2nd quarters (January - June 2020)

# ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, చెన్నై

## చిత్రమాలిక











# తెలుగు చరిత

## [ త్రైమాస పత్రిక ]

**జనవరి - జూన్ 2020**

ప్రధాన సంపాదకులు

**డా॥ వి.ఎల్. ఇందిరాదత్**

అధ్యక్షులు - ప్రపంచ తెలుగు సమాఖ్య

ప్రచురణ

**ప్రపంచ తెలుగు సమాఖ్య**

టి .నగర్ , చెన్నై

Published by Dr. ***V.L. Indira Dutt*** on behalf of the World Telugu Federation, Ankur Plaza, 113, G.N. Chetty Road, T.Nagar, Chennai - 600 017
e-magazine composed & designed by: ***P. Shanker & Vivishaa Solutions Pvt. Ltd., Hyderabad.***

ప్రపంచ తెలుగు సమాఖ్య
ప్రతుల సంఖ్య : 1100
వెల : విడి ప్రతి : రూ . 15/-
సంవత్సర చందా : రూ . 60/-

ప్రధాన సంపాదకులు
**డా॥ వి.ఎల్. ఇందిరాదత్**

సహాయ సంపాదకులు
**డా॥ టి. గౌరీ శంకర్**
**శ్రీ పి . వి సాయి**

గౌరవ సలహాదారు
**డా॥ ఆవుల మంజులత**

పత్రికపై కాపీరైట్ హక్కులు ప్రపంచ తెలుగు సమాఖ్యవి. ఈ పత్రికలోని భాగాలను, పత్రికను అనుమతి లేకుండా అంతర్జాలంలో పెట్టడం లేదా మరో చోట ప్రచురించడం కానీ చేయకూడదు.

ప్రచురణ
ప్రపంచ తెలుగు సమాఖ్య
అంకుర్ ప్లాజా, 113,
జి.ఎన్.చెట్టి రోడ్, టి.నగర్,
చెన్నై - 600 017

**మనవి:** ఈ పత్రికలోని రచనల్లో వెలిబుచ్చిన అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి, సంపాదక వర్గానికి ఎటువంటి సంబంధం లేదు

## విషయసూచిక

సంపాదకీయం
**మార్గదర్శి- డాక్టర్ వి.ఎల్. దత్తు గారు** ........ 05

ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో
**సంక్రాంతి సంబరాలు** ........ 07
టి. లలితా సుధాకర్

ప్రపంచ తెలుగు సమాఖ్య నిర్వహణలో
**భగవద్గీత పఠన పోటీలు** ........ 10
ఎ.ఎమ్. శంకర్, తెలుగు తరగతుల కన్వీనర్

**ఆర్థిక నేరాలు - మహిళా చట్టాలు** ........ 11
టి. లలితా సుధాకర్

**మధురమైన తెలుగు భాష - తెలుగు నేల** ........ 12
రమాదేవి క్రొవ్విడి

**WTF AT COIMBATORE GRAND PARADE** ........ 13
*A Report by K. Krishnagopal, Vice Chairman, WTF Coimbatore Chapter*

**WTF AT BHARAT KALA SANGAMAM 'FESTIVALS OF INDIA' PROGRAMME** ........ 15
*A Report by* ***K.KRISHNAGOPAL***

**మహనీయుని మహాప్రస్థానం** ........ 17
(డాక్టర్ వి.ఎల్. దత్తు గారి ఆకస్మిక మరణం - అంతిమయాత్ర)
పి.వి. సాయి

**డాక్టర్ వి.ఎల్. దత్తు గారి గురించి** ........ 26
శారదామాయి చిరుమామిళ్ళ

**మరపురాని మనిషి** ........ 27
పి.వి. సాయి



సంపాదకీయం

# మార్గదర్శి- డాక్టర్ వి.ఎల్. దత్తు గారు

సమాఖ్య సభ్యులకు నమస్కారం!

18-02-2020వ తేదీ కె.సి.పి. సంస్థల చైర్మన్ మరియు ప్రపంచ తెలుగు సమాఖ్య పూర్వ అధ్యక్షులు అయిన డాక్టర్ వి.ఎల్. దత్తుగారు పరమపదించిన రోజు. ఆకస్మికంగా శ్రీ దత్తు గారు మనకు దూరం కావడం మనందరికి బాధాకరమైన విషయం. భారతదేశ పారిశ్రామిక, వాణిజ్యరంగాల అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించి, 'ఫిక్కీ' వంటి అత్యున్నత జాతీయ సంస్థకు (FICCI - Federation of Indian Chambers of Commerce and Industry) అధ్యక్షుడిగా బాధ్యతలను సమర్థవంతంగా పోషించిన శ్రీ వి.ఎల్.దత్తు గారు తెలుగువారు కావడం మనందరకు గర్వకారణం.

1993లో ప్రపంచ తెలుగు సమాఖ్య ఆవిర్భావానికి నాంది పలికిన సమాఖ్య వ్యవస్థాపకుల్లో శ్రీ వి.ఎల్. దత్తు గారు ఒకరు. ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ వి.ఎల్.దత్తు గారి ఆధ్వర్యంలో 1998లో హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య అంతర్జాతీయ ద్వైవార్షిక మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ వి.ఎల్. దత్తు గారు సమాఖ్య అధ్యక్షులుగా వున్న కాలంలో ప్రపంచవ్యాప్తంగా వున్న అనేక ప్రముఖ తెలుగు సంఘాలు ప్రపంచ తెలుగు సమాఖ్యలో అనుబంధ సంస్థలుగా చేరాయి. తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో, పరిపోషణలో దేశ, విదేశాల్లోని తెలుగు సంఘాలతో కలిసి ప్రపంచ తెలుగు సమాఖ్య ద్వారా తనవంతు కృషి చేసి, తెలుగుజాతి ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసిన తెలుగుబిడ్డ శ్రీ వి.ఎల్. దత్తు గారు. విశాఖపట్నం, కైలాసగిరిపైన ప్రపంచ తెలుగు సమాఖ్యకు తలమానికంగా నిలిచిన "తెలుగు సాంస్కృతిక నికేతనం" (రెండువేల సంవత్సరాల తెలుగు జాతి చరిత్రను దృశ్య, శ్రవణ మాధ్యమంలో తెలియజెప్పే మ్యూజియం) నిర్మాణంలో శ్రీ వి.ఎల్.దత్తు గారి సహకారం, అందించిన ప్రోత్సాహం మరువలేనిది.

నా జీవిత భాగస్వామిగా ఒక ప్రక్క కుటుంబ బాధ్యతలను గౌరవప్రదంగా నిర్వహించుటలోను, మరొకప్రక్క పారిశ్రామిక, వాణిజ్యపరంగా కూడా నన్ను ప్రోత్సహించి, కె.సి.పి. సంస్థల్లో నావంతు కర్తవ్య బాధ్యతలను నేను సక్రమంగా నిర్వహించుటలో తగిన సహకారాన్ని అందించారు. ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ వి.ఎల్.దత్తు గారు సమాఖ్య అభ్యున్నతికి కృషిచేసిన విధానం, ప్రపంచ తెలుగు సమాఖ్య ద్వారా తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరివ్యాప్తికి, పేద కళాకారుల సంక్షేమానికి ఆయన పడిన తపన నాకు ఆదర్శమైనాయి. ప్రపంచ తెలుగు సమాఖ్యకు అధ్యక్షురాలిగా నా కర్తవ్య నిర్వహణకు బాటలు వేసాయి. ఈ రోజు నేను నిర్వర్తిస్తున్న పారిశ్రామిక బాధ్యతలకు, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీ వి.ఎల్. దత్తు గారే మార్గదర్శి.

శ్రీ వి.ఎల్. దత్తు గారు తన జీవితకాలంలో పాటించిన క్రమశిక్షణ, చూపిన కార్యదీక్షా దక్షతలు, కార్మికుల పట్ల ఔదార్యం, దేశం పట్ల గౌరవం, మాతృభాష పట్ల అభిమానం, నిరాడంబర జీవనం, అనుభవంతో కూడిన ఆత్మవిశ్వాసం మున్నగు ఉత్తమ విలువలు ఉన్న స్థితి నుండి ఉత్తమ స్థితికి ఎదగాలనుకొనే వారికి నిరంతరం ఆదర్శనీయం. ఆయన లేని లోటును తీర్చటం కష్టమే. అయినప్పటికీ శ్రీ దత్తుగారు నాలో నింపిన విశ్వాసంతో ఆయన చూపిన ఆదర్శమార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను సాధించుటలో నా కర్తవ్యాన్ని నిర్వహిస్తాను. శ్రీ వి.ఎల్. దత్తుగారి ఆకస్మిక మరణం పట్ల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నివాళులర్పించి, మా కుటుంబం పట్ల ఆదరణ చూపిన ప్రపంచ తెలుగు సమాఖ్య సభ్యులకు, కార్యనిర్వాహకవర్గానికి, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు మా కుటుంబం తరపున కృతజ్ఞతలు.

డా. వి.ఎల్. ఇందిరాదత్
అధ్యక్షులు - ప్రపంచ తెలుగు సమాఖ్య

# ప్రపంచ  తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, చెన్నై

## చిత్రమాలిక


















## ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో

# సంక్రాంతి సంబరాలు

**టి. లలిత సుధాకర్**





జనవరి నెలలో వచ్చే పెద్ద పండుగలు భోగి, సంక్రాంతి, కనుమ. ఈ పండుగను రైతు పండుగ, మకర సంక్రాంతి అని కూడా అంటారు. ప్రతి సంవత్సరం జరుపుకొంటున్నట్లే, ఈ ఏడాది కూడ ప్రపంచ తెలుగు సమాఖ్య సభ్యులు సకుటుంబ పరివార సమేతంగా, బంధుమిత్రులతో గూడి కోలాహలంగా కోలాటాలతో, గొబ్బెమ్మ పూజలతో పండుగ జరుపుకొన్నారు. ఆనాటి సంబరాలకు క్రిసెంటు చెరియన్ రోడ్డు నందు గల కె.సి.పి. వారి కార్యాలయ ప్రాంగణం వేదికగా నిలిచింది. ఆ శుభదినాన ఆ ఆవరణం అంతా బంతి చేమంతుల మాలలతో చక్కగా ముస్తాబైంది. దారి పొడుగునా తీర్చిదిద్దిన రంగవల్లులతో, ప్రశాంత ప్రకృతితో గూడిన వాతావరణం, పచ్చని చెట్లతో గూడి అందరికి ఆహ్లాదకరమైన ఆహ్వానాన్ని పలికింది. సరిగ్గా 3 గంటలకల్లా మహిళలకు ముగ్గుల పోటీలు ప్రారంభమైనాయి. రంగుల పిండితో కాకుండా తాజా పూలు, పూసలు, గింజలు లాంటి సామగ్రితో గూడిన చుక్కల ముగ్గులు, సంక్రాంతికి చెందిన పలు అంశాలను చూపరులకు తెలియపరుస్తూ అందంగా ముగ్గులు వేసి తమ కౌశలాన్ని ప్రదర్శించారు చాలా మంది మహిళలు.

ఇంతలోనే "హరిలో రంగ హరి" అంటూ చిరుతలు మ్రోగిస్తూ ప్రత్యక్షమైనాడు హరిదాసు. అతివలందరూ "కృష్ణార్పణం" అంటూ తోచిన రీతి హరిదాసు చెంబులో కానుకలర్పించారు. మరి భోగినాడు "నేనూ ఉండాలి కదా"! అంటూ తల ఆడించుకొంటూ "గంగిరెద్దు" అలంకరణలో డూడూ బసవన్న వచ్చాడు. "అయ్యగారికి దణ్ణం పెట్టు! అమ్మగారికి దణ్ణం పెట్టూ" అంటూ ఢమరుకం వాయించాడు. మన హైందవ సంస్కృతిలో దేవతలను, దైవాలను ఆరాధించినట్లే, మనకు పలు రకాలుగా మేలు చేసే పశుపక్ష్యాదులను గూడ పూజించటం ధర్మంగా భావిస్తాము. అందుకనే ఈ సంక్రాంతి పండుగలలో దానధర్మాదులు ఎక్కువగా చేస్తారు. మన సమాఖ్య సభ్యులందరు కూడ మన అధ్యక్షులు డా. శ్రీమతి వి.ఎల్. ఇందిరాదత్తు గారితో కూడి బసవన్నకు వస్త్రాదులు, దానంగా నగదు సమర్పించారు. మరొక ముఖ్య సందడి భోగి పండ్ల కార్యక్రమం. చిన్నారులకు భోగినాడు దృష్టిదోషాదులు తగులకుండా సాయంత్రం పూట భోగిపండ్లు పోసే ఆనవాయితీ మన ఆంధ్రులకు ఉంది. అందుకనే రేగుపండ్లు, బంతిరెక్కలు, రాగి చిల్లర డబ్బులు,

అక్షతలు, చిన్ని చెరకు ముక్కలు వంటివి కలిపి పసిపిల్లల తలమీద పోస్తారు. ఎంతో ఆనందంగా తమ తలమీద నుంచి పడుతున్న ఆ భోగిపండ్లు చూసి ఆ చిన్నారులు మురిసిపోతూంటే అందరం ఆశీర్వదిస్తూ ఆనందించాము. వెనువెంటనే, పెద్ద పెద్ద రంగవల్లుల మధ్య గొబ్బెమ్మను ఉంచి చుట్టూ తిరుగుతూ అందరం గొబ్బి తడుతూ "సుబ్బి గొబ్బెమ్మా శుభములనీయవే" అని, దుక్కు దుక్కు దున్నారంటా! ఏమి దుక్కు దుక్కారంటా" అనే పాటలను పాడుతూ గుండ్రంగా తిరుగుతూ కోలాటాలతో కూడి నృత్యం చేసాము. ఆ ఉత్సాహపూరిత సంబరాలు, పల్లె వాతావరణం చెన్నై నగరం మధ్యకు వచ్చి "కదలిరాదె తనే వసంతం" అనే పాటను పాడుతోందా అనే తలపును కలిగించింది.

నిర్ణీత సమయానికే సభా కార్యక్రమం మొదలైంది. ప్రార్థనాగీతం ఆలపించిన వెంటనే ఆంధ్ర బాలానంద సంఘం పాఠశాల చిన్నారి బాలికల నృత్యం అందరిని అలరించింది. సమాఖ్య అధ్యక్షులు వారిని ఆశీర్వదించి తగినరీతి కానుకలనందించారు. "మేము మాత్రం అందరిని సంబరపరచలేమా" అన్నట్లు సమాఖ్య సభ్యులు కొందరు పురుష వేషధారణతో అపర్ణగారి బృందంతో కలిసి అద్భుతంగా జానపదం మరియు సంక్రాంతి పాట డాన్సులు చేసారు. ఆహూతుల హర్షధ్వానులు మిన్నుముట్టాయి. అద్భుతమైన సంగీతంతో శ్రేయ రామనాథన్, ఆమె తల్లిగారు శ్రీమతి రామనాథన్ గారు వ్యాఖ్యానం ఇస్తూ ఆలపించిన సంగీత విభావరి అక్కడి అతిథులందరిని అలా కళ్ళు అప్పగించి చూస్తూండేలా చేయటమే కాకుండా వీనుల విందు చేసాయనే చెప్పాలి. సంబరాలలో భాగంగా మరొక సంతోషం, "పున్నాగై అరసి" అంటే సదా చిరునవ్వుతో అందరిని, ముఖ్యంగా సినీ ప్రపంచంలో గత ఏబది ఏండ్లకు పైగా మంచి నటిగా ప్రఖ్యాతిగాంచిన శ్రీమతి కె.ఆర్.విజయ గారు, నాటి వేడుకలకు ముఖ్య అతిథిగా రావటం. అందమే కాదు, మంచి మనసున్న మహిళగా శ్రీమతి కె.ఆర్. విజయ గారు అందరి మన్ననలందుకోవటం చాలా సంతోషమనిపించింది. సభలోని వారు అడిగిన ప్రశ్నలకు, మన సమాఖ్య కార్యదర్శి శ్రీమతి శ్రీలక్ష్మిమోహన్‌రావు గారు అడిగిన సందేహాలకు చిరునవ్వుతో సహృదయంతో చమత్కారంగా శ్రీమతి కె.ఆర్. విజయ గారు ఇచ్చిన జవాబులు గట్టిగా చప్పట్లు కొట్టేలా చేసింది. సుమారు ఏడున్నర గంటలకల్లా శ్రీమతి కె.ఆర్. విజయ గారిని సమాఖ్య తరపున అధ్యక్షులు హృదయపూర్వక సత్కారం గావించారు. శ్రీమతి శ్రీలక్ష్మిమోహన్‌రావు గారు వందన సమర్పణ గావించారు. నాటి కార్యక్రమ నిర్వహణ కూడ శ్రీమతి శ్రీలక్ష్మీమోహన్‌రావు ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు.

అన్నింటికన్న అరుదైన మన సమాఖ్య అధ్యక్షుల వారిచ్చిన తేనీటి విందు, రుచికరమైన తెలుగువారి అరిసెలు, బొబ్బట్లు, పెరుగు గారెలు వంటి పలు రకాల వంటకాలు అందరి నోటిని తీపి చేయటమే కాకుండా, పులిహోర వంటివి "ఆహా ఏమి రుచి" అనిపించాయి. ఇండ్లకు తరలివెళుతున్న ప్రతివారికి తాంబూలంతో బాటు, తులసి మొక్కను ఇచ్చి మన అధ్యక్షులవారు తమ ఔదార్యతను చాటారు. అలా తీపిగా, పచ్చగా, కనువిందుగా, వీనులవిందుగా, తృప్తిగా అందరం కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నాం.





सत्यमेव जयते

प्रधान मंत्री

**Prime Minister**

New Delhi
पौष 16, शक संवत् 1941
06 January, 2020

**Dr. V. L. Indira Dutt Ji,**

I extend my heartiest greetings for the New Year, an opportunity to start afresh. May the year 2020 bring peace, happiness, good health, and well-being for all.

Over the last five years, as a nation, we scaled new heights of development across all sectors and the fruits of development reached every section of the society. Driven by people's participation, the nation marched ahead with contribution from all segments.

I am sure that with the same spirit, we would continue to strive together to take the nation to even greater heights aimed at strengthening and empowering all.

May the New Year fulfil all your goals and aspirations. Please extend my good wishes for a joyous New Year to your near and dear ones.

Warm regards

Yours

**(Narendra Modi)**

**Dr. V. L. Indira Dutt**
Managing Director
The KCP Limited
2, Dr. P.V. Cherian Crescent
Egmore, Chennai
Tamil Nadu- 600008

## ప్రపంచ తెలుగు సమాఖ్య నిర్వహణలో

# భగవద్గీత పఠన పోటీలు

ఎ.ఎమ్. శంకర్, తెలుగు తరగతుల కన్వీనర్



తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణతో బాటు పాఠశాల విద్యార్థులలో మన పురాణ, ఇతిహాసాలతో బాటు ఆధ్యాత్మిక విలువలను కూడ పెంపొందించే నేపథ్యంలో ప్రపంచ తెలుగు సమాఖ్య ఎంతో కృషి చేస్తున్న విషయం మనందరికి విదితమే! ఈ పంథాలో సమాఖ్య ఆధ్వర్యంలో, టి.నగర్ చెన్నైలోని ప్రధాన కార్యాలయంలో పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు భగవద్గీత పన్నెండవ అధ్యాయంలోని శ్లోకాల వల్లెవేతపై శనివారం 25-1-2020 నాడు పోటీలు జరిగాయి. ఎంతో ఆసక్తితో నాలుగేండ్ల పసిబాలలు మొదలు 20 ఏండ్ల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలు ఆ పన్నెండవ అధ్యాయంలోని ఏ శ్లోకానికి తాత్పర్యం అడిగినా మొదట శ్లోకం చెప్పి చక్కనైన భాషలో అర్థం చెప్పటం ఎంతో ఆనందాన్ని కలిగించింది. నాటి పోటీల పర్యవేక్షణను ఉచిత తెలుగు తరగతుల కన్వీనర్‌యైన నేను ఎ.ఎమ్. శంకర్, మహిళా విభాగం కార్యదర్శి శ్రీమతి లలితా సుధాకర్, ఆధ్యాత్మిక కార్యకర్త శ్రీమతి మీరా శేఖర్ పర్యవేక్షించాము. తదితర కార్యవర్గ సభ్యులు సహాయ సహకారాలనందించారు. దాదాపు ఎనభై మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు వయసు క్రమంలో పాల్గొనటం విశేషం!

ఆనాటి మధ్యాహ్న కార్యక్రమమైన బహుమతి ప్రదానోత్సవం, భోజన విరామం అనంతరం జరిగింది. సమాఖ్య అధ్యక్షులు డా. శ్రీమతి వి.ఎల్. ఇందిరాదత్తు గారు స్వాగత ఉపన్యాసం గావించారు. ఆమె ప్రసంగంలో భారత ఇతిహాసాలను, పురాణాలను, ఆధ్యాత్మిక గ్రంథాలను భావితరాల వారికి తెలియజేయటం, వాటి సారాంశాన్ని గ్రహించేలా అర్థం చేసి చెప్పటం ఇటు తల్లిదండ్రుల, అటు ఉపాధ్యాయుల తప్పనిసరి కర్తవ్యం అని సూచించారు. అప్పుడే భావిపౌరులు నైతిక విలువలను కాపాడుకొనే ప్రయత్నం చేస్తారన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చి, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికి అభినందనలు తెలియజేసారు. పోటీలో పాల్గొన్న ప్రతివారికి "భగవద్గీత" పుస్తకాన్ని అందజేశారు. విద్యార్థులను పోటీలకు తయారుచేసిన ఉపాధ్యాయులను, కార్యవర్గ సభ్యులు సత్కరించారు. ఇక విజేతలుగా నిలిచిన వయసువారి పిల్లలకు, యువతకు మన అధ్యక్షులవారు నగదు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేసారు. న్యాయనిర్ణేతలకు జ్ఞాపికలనొసగి కృతజ్ఞతలను తెలిపారు. చెప్పాలంటే ఆనాడు ప్రపంచ తెలుగు సమాఖ్య కార్యాలయం గురుకులంలాగ, వేదపాఠశాలలాగా భగవద్గీత శ్లోకపఠనంతో మారుమ్రోగింది. సంప్రదాయ పంచెకట్టుతో, నామం నుదుట దిద్దుకొని చిన్నారులు శ్లోకాలు చెప్తుంటే సభలోనున్నవారి మనసులు ఆధ్యాత్మిక చింతనలోకి వెళ్లిపోయాయి. తేనీటి విందు కాగానే, పిల్ల పెద్దలందరూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించమని సమాఖ్యవారిని కోరుతూ వారి వారి ఇండ్లకు తరలివెళ్ళారు.








# ఆర్థిక నేరాలు - మహిళా చట్టాలు

**టి. లలితా సుధాకర్**

ప్రపంచ తెలుగు సమాఖ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక నేరాలపై, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆనాటి ప్రసంగాలకు ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రధాన కార్యాలయం వేదిక కాగా న్యాయవాది శ్రీమతి జ్యోతిలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిత్ర మురుగన్ గార్లు ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రార్థనా గీతం, తదనంతరం సభా కార్యక్రమం ప్రారంభమైంది. మహిళా విభాగం అధ్యక్షులు శ్రీమతి సురేఖా మోహన్‌దాస్ సరళమైన మాటలతో ప్రేమపూరితంగా స్వాగతపు పలుకులు పలికారు. తర్వాత ఆర్థిక నేరాలు - మహిళా చట్టాలపై “ప్రత్యేక సదస్సులో న్యాయవాది శ్రీమతి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ వయసు వారీగా అంటే ఆరు సంవత్సరాల నుండి 14 ఏండ్ల లోపు వారికి ప్రత్యేక హక్కులు ఉంటాయని, చాలామంది పిల్లలకు బంధువులు, తెలిసినవారి వలననే ప్రమాదాలు జరుగుతున్నాయని సూచించారు. బాల బాలికల హక్కుల గురించి వారికి సురక్షిత సమాజం ఎలా ఏర్పరచగలం, మహిళల హక్కులపై చక్కని వివరణను ఇచ్చారు. తర్వాత పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి చిత్ర మురుగన్ గారు ఆర్థిక నేరాలు-వాటి నుంచి కాపాడుకోవటానికి మనం తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. నేరాలు చేసినవారికి కఠిన శిక్ష ఉంటుందని ఆనాటి సదస్సులో వక్తలు గట్టిగా చెప్పారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ “కావలన్ యాప్”ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందని, తప్పనిసరిగా ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోమని సూచించారు. మహిళా విభాగం అధ్యక్షులు ప్రత్యేక అతిథులకు ఆత్మీయ సత్కారం గావించారు. నాటి కార్యక్రమాన్ని మహిళా విభాగం కార్యదర్శి శ్రీమతి లలితా సుధాకర్ గారు నిర్వహించారు. వందన సమర్పణతో సభకు ముగింపు పలికారు. ఆనాడు ఆర్థికపరమైన మరియు మహిళల ఆత్మరక్షణ వంటి విషయాలపై అవగాహన కలిగిస్తూ వక్తలు చేసిన చక్కని ప్రసంగాలు ఎంతో ప్రయోజన కరంగా ఉన్నాయని, వచ్చిన వారందరూ తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

# మధురమైన తెలుగు భాష - తెలుగు నేల

రమాదేవి కొవ్విడి

రాగసుధలు చిలుకు బంగారు మన తెలుగు
రసరమ్య గీతాల మధురిమ మన తెలుగు
సీతా కళ్యాణంతో సినీ ప్రపంచాన్ని విస్మయపరచిన బాపూ నేర్పు
భావితరాల తెలుగుకి అదే కైమోడ్పు.
నృత్య సంగీతాలు జాతికి వెలుగుదారి అన్న విశ్వనాథ
ముచ్చటగా మూడు పీఠాలతో తెలుగు తల్లికి
అక్షర నీరాజనం పట్టిన సినారె, రావూరి, విశ్వనాథ
బ్రహ్మం పరబ్రహ్మం ఒక్కటే అన్న అన్నమయ్య
నిధి కన్న రాముని సన్నిధియే మిన్న అన్న త్యాగయ్య
రాగాలెన్నయినా పాడే గళం ఒక్కటే
భాషలెన్నయినా తెలిపే భావం ఒక్కటే
తెలుగు సొగసులు ఎంత ఒయ్యారం
తెలుగు జిలుగులు మేలిమి బంగారం
శ్రీనాథుని కావ్య రచనా వైభోగం
శ్రీశ్రీ కవితల్లోని వరవడి వేగం
మరే సాహిత్యంలోనూ కనరాము సుతారం
భరతజాతికి త్రివర్ణ పతాకమిచ్చిన పింగళి
తెల్లవారిని గడగడలాడించిన తెలుగుతేజం అల్లూరి
తెలుగు వారి కోసం పోరాడిన ధీరవనిత రుద్రమ్మ
మరి పదునాల్గు భాషల పండితుడు పాములపర్తి
ఇక వారు వీరు అన నేల వేనవేల వీరుల నిలయం మన తెలుగు గడ్డ
తరచి తరచి చూడ వన్నె తరుగని చరిత్ర మనదేరా తెలుగు బిడ్డ
మట్టిని బంగారంగా మలిచే అద్భుత నైపుణ్యం మన రైతుల సొత్తు
ఐటి రంగంలో విశ్వానికే దిశానిర్దేశకులు మన యువత యావత్తూ
అందరినీ ఆదరించి ఆప్యాయతలు పంచేది మన తెలుగు
అమృతము వంటి అమ్మభాషే మన తెలుగు
అటువంటి మధుర భాష నేల గల ఈ దేశమే నా బడి
మహోన్నత హిమాలయ శిఖరాలే నా గుడి
ఇక ఇచటనే కొండవాగునైపోతా కోటియేళ్ళ తరబడి....




# WTF AT COIMBATORE GRAND PARADE

*A Report by K. Krishnagopal,*
*Vice Chairman, WTF Coimbatore Chapter*

*To commemorate Coimbatore Day, Young India organization along with Coimbatore Corporation and with the help of Trade and Industries of Coimbatore, Celebrated Coimbatore's greatness through multivarious activities branded as "KOVAI VIZHA" . This year it was celebrated from 2nd January to 10th January 2020. Events like Food Festival by the Hotel Association, Art Bazaar by Artists and Craftsmen, Film festival, know your city by History Walk and Temple walk and Grand Parade were conducted this year.*

*All linguistic based state associations were invited to participate in the Grand Parade on Sunday 5th January. It was an opportunity for the people of different languages and states to present their cultures through various themes and costumes connected to their states. Almost all association like Kerala, Karnataka, Punjabi, Sindhi, Gujarathi, Bengali and Tamil participated in the parade in big strength.*

World Telugu federation representing Telugus also participated and took active part in the Kovai Vizha.

WTF was asked to lead the parade from the front as flag bearer of the event. We made a huge banner with name and logo of WTF

Smt. Vanitha Mohan, a Prominent social activist, Sri M.Krishnan , a promoter of art and culture and Sri Krishnaraj Vanavarayar a fire brand speaker, Gandhian and Chairman of Bharathiya Vidhya Bhavan inaugurated the function at 5 p.m. and flaged off the grand parade.

WTF with the help of other local Telugu Associations involved their members' families for the parade. They have also participated in good strength and came forward enthusiastically to put up make-up and costumes depicting Telugu king, queen and legends of history.

King Sri Krishnadevaraya was brought alive with his darbar complete with soldiers, Kuchipudi dance troupe of 5 beautifully dressed girl children dancing all the way through the parade along with a complete set of Nadaswaram artists heralding the King and his darbar.

Then came ''Rani Mangamma' which her soldiers followed by group of ladies.

Pingali Venkaiah, the forgotten freedom fighter and the architect of our national flag was brought to life. A table was decorated with a huge cutout of `Cirka Ratnam' with a national flag to depict the history of our flag in front of the people of Coimbatore. For many of the public it was a surprising information of bygone history. WTF is proud of it. The willing participation of local Telugus to support the cause of WTF initiative shows the popularity of WTF in Coimbatore and local people's bonding with our projects and functions.

In a very short time, with limited budget and man power WTF was able to present a glimphs of Telugu history in an impressive way.

Thanks to the full support of Coimbatore Chapter Chair person Smt.Rama garu, only with her backing, encouragement through numerous phone calls and time to time advise made this 'Grand Parade' of Kovai Vizha a grand success. It was also the untiring involvement of Smt.Usha Devi, made it possible for us to show case the Telugu history and pride ,to the people of Coimbatore in a very colourful and meaningful way.

Entire route covering 2.5 km was lined with people who were awestruck by the pageantry of the parade. We got immence publicity in all leading newspapers with photographs. Several channels covered the programme and continuously telecasted it in their channels.

Our efforts and participation is a small and impressive way took WTF to a new heights in an enviable position.

People of Coimbatore will remember the event for a long time which has become talk of the town.










# WTF AT BHARAT KALA SANGAMAM 'FESTIVALS OF INDIA' PROGRAMME

*A Report by* ***K.KRISHNAGOPAL***

**On January 26th, 2020 Coimbatore saw a new awakening, enthusiasm among people of different linguistic states living in Coimbatore.**

**About 18 different associations came together and formed one umbrella association named "BHARATH KALA SANGAMAM" to show the unity in diversity, under the Chairmanship of Sri M.Krishnan of Sri Krishna Sweets.**

Beautiful invitation was printed depicting different cultures of our country. A Press meet was organized 3 days before the inaugural function. Advertisements were given in all leading newspapers. Huge coverage was given by almost all newspapers and TV Channels for the function, after the press meet.

Republic day was the appropriate day to inaugurate the association and Lt.Gen.PM. Hariz (Retired General Officer Commending in Chief Southern Commend of India Army) was invited as Chief Guest for the function.

All the presidents of the respective associations were called on the stage for the grand inauguration to light the Kuthuvillaku along with the Chief guest and Sri M.Krishnan,

the Chairman of Sangamam.

The auditorium was packed to its capacity, about 250 members consisting of young boys, ladies and children of 18 associations were ready with makeup and costumes to present their cultures through dance, drama and songs.

Karnataka Association presented "Thulsi Puja" by way of dance. Konkani Association presented a spectacular show of "Viswaroopa Darshan" by enacting story of Sri Krishna from birth, through story of Mahabarath, Kurukshetra war and finally showing Viswaroopam after the battle. This association involved a big participation of 62 of their members of all ages.

Sindhi Association presented a drama by depicting the persecution by mogul rulers at




Pakisthan, shifting to India, their Gods , way of worshipping and their festivals and celebrations followed by them traditionally, beautifully.

Kerala Associations showed a glimphs of cultures in different regions of Kerala in a impressive way including a Kathakali dance.

Punjabis and Gurudwara Singh Sabha Assocaitions gave a lovely presentations through dances. Tamil Sangam presented poet Bharathi's songs of freedom movement in a Bharathanatyam.

Finally World Telugu Federation gave a presentation of "Tholubommalatta" and gave a memorable depiction of "Sri Ramakatha", from Sitakalyanam, Rama's banishment to forest, Sita Devi's abduction by Ravana, Hanuman Crossing the ocean, battle between Rama and Ravana, finally Rama's Pattabhishegam.

Artist Sri Mutyala Rao and his team from Ravulapalem in East Godavari district in Andhra Pradesh gave a memorable performance with the Tholu Bomma Characters acting behind the screen.

Coimbatore for the 1st time saw this art form and enjoyed the shadow acts by the puppets.Thanks to Sri P.V.Sai garu who is the chairman for the cultural committee, World Telugu Federation for arranging the group and giving the synopsys of the programme.

Everybody thanked WTF for taking interest and bringing the folk art group to show case the original form of entertainment to peasants and villagers from time immemorial.

The auditorium was jam packed, the huge school ground was filled with cars and two wheelers and people had to stand on the corridors of the auditorium for want of seats.


The "Festival of India" programme, was conducted with the full involvement of members of WTF, Coimbatore Sri Krishnagopal and Smt.Usha devi add yet another milestone in the activities of WTF at Coimbatore.

Our heartful thanks to chairperson Smt Ramagaru and Sri .P.V. Sai garu for making us possible to partiapate in the 'Festival of India' programme in a unique performance , Coimbatore witnessed for the 1st time.


**18-02-2020వ తేదీ మధ్యాహ్నం చెన్నై నుండి ఒక ఆకస్మిక వార్త. ప్రముఖ పారిశ్రామికవేత్త, కె.సి.పి. గ్రూపు సంస్థల అధినేత, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ వి.ఎల్. దత్తు గారు గుండెపోటుతో మరణించారని. మరణించేనాటికి వి.ఎల్.దత్తు గారి వయసు 82 సంవత్సరాలు. చివరి రోజు కూడా ఎంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా కనిపించారు. అల్పాహారం కూడా తీసుకున్నారు. న్యూస్ పేపరు చదువుతుండగా, ఆకస్మికంగా ఛాతీలో నొప్పి రావటంతో కుటుంబ సభ్యులు వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. అయినా ప్రయోజనం లేకపోయింది. ఆసుపత్రిలో డాక్టర్ల ప్రయత్నం ఫలించలేదు. 2020 ఫిబ్రవరి 18వ తేదీ మధ్యాహ్నం శ్రీ వి.ఎల్.దత్తు గారు తుదిశ్వాస విడిచారు.**

# మహనీయుని మహాప్రస్థానం

## (డాక్టర్ వి.ఎల్. దత్తు గారి ఆకస్మిక మరణం - అంతిమయాత్ర)



అటు చెన్నైతో పాటు, ఇటు హైదరాబాదులోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను ఈ వార్త తెలుగువారందరికీ తీరని దుఃఖాన్ని కలిగించింది. తమిళనాట మరియు తెలుగు రాష్ట్రాల్లోనే గాక యావత్ భారతదేశవ్యాప్తంగా పారిశ్రామిక వర్గాల్లో డాక్టర్ వి.ఎల్.దత్తు గారి మరణం తీవ్ర విచారాన్ని కలగజేసింది. కుటుంబ సభ్యులు, బంధువులు, ఆప్తులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. వి.ఎల్.దత్తు గారి సతీమణి, కె.సి.పి. సంస్థల జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు మరియు ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షులు అయిన శ్రీమతి వి.ఎల్.ఇందిరాదత్తు గారు, వారి ఏకైక కుమార్తె కె.సి.పి. గ్రూపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు అయిన శ్రీమతి కవితాదత్ గారు ఆ సమయంలో దత్తు గారి వద్దనే వున్నారు. శ్రీ దత్తుగారి మనవరాలు కుమారి శివాని గారు 19వ తేదీ రాత్రికి అమెరికా నుండి చెన్నైకు చేరుకున్నారు.



20-02-2020వ తేదీన ఉదయం 8-00 గం॥లకు శ్రీ వి.ఎల్.దత్తుగారి అంత్యక్రియలు సశాస్త్రీయంగా జరిగాయి. ఫిబ్రవరి 18వ తేదీ మధ్యాహ్నం నుండి 20వ తేదీ ఉదయం 10-00 గం॥ల వరకు శ్రీ వి.ఎల్.దత్తు గారి భౌతిక కాయాన్ని ఆప్తుల, అభిమానుల సందర్శనార్థం ఎగ్మూరులోని వారి స్వగృహంలో ఉంచారు. చెన్నైలోని తెలుగు ప్రముఖులు, పారిశ్రామిక, వ్యాపారరంగ ప్రముఖులు, హైదరాబాదు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాల నుండి అనేక మంది సన్నిహితులు, అభిమానులు చెన్నైకు విచ్చేసి శ్రీ దత్తుగారి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ వి.ఎల్.దత్తుగారి మృతికి భారత ఉపరాష్ట్రపతి గౌరవనీయులు శ్రీ వెంకయ్యనాయుడు గారు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. దత్తుగారి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. పారిశ్రామిక రంగంతో పాటు, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యరంగాల్లో వి.ఎల్.దత్తు గారి సేవలను గుర్తుచేస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతర్జాతీయ వాణిజ్యం, పెట్టుబడుల విధానం వంటి అంశాల్లో నిష్ణాతులైన దత్తు గారి మరణం పూడ్చలేనిదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు, తమిళనాడు మాజీ గవర్నరు డాక్టర్ కె.రోశయ్య గారు శ్రీ వి.ఎల్. దత్తుగారి కుటుంబ సభ్యులకు తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు తమ సంతాపాన్ని తెలియజేస్తూ పారిశ్రామక రంగానికి శ్రీ వి.ఎల్.దత్తు గారు చేసిన సేవలను కొనియాడారు. శ్రీ చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ గతంలో 'ఫిక్కీ' అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ వి.ఎల్.దత్తుగారు ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. పల్నాడు ప్రాంతంలో అనేక స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూతనందించారని అన్నారు. కె.సి.పి. సిమెంట్స్ ఛైర్మన్ శ్రీ వి.ఎల్.దత్తు గారి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టి.ఆర్.ఎస్. పార్టీ లోక్ సభాపక్ష నేత శ్రీ నామా నాగేశ్వరరావు గారు అన్నారు. శ్రీ దత్తుగారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, తాను ఒక మంచి మిత్రుడిని కోల్పోయానన్నారు.






'ఫిక్కీ' ప్రెసిడెంట్ సంగీతారెడ్డి గారు శ్రీ వి.ఎల్.దత్తు గారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ, డాక్టర్ వి.ఎల్. దత్తు గారి అకాల మరణానికి సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. పారిశ్రామిక రంగానికి, దేశానికి ఆయన అందించిన సేవలను 'ఫిక్కీ' ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది అని పేర్కొన్నారు. డాక్టర్ వి.ఎల్. దత్తు గారు 1991-92 సంవత్సరంలో 'ఫిక్కీ' ప్రెసిడెంట్‌గా బాధ్యతలను నిర్వహించారు.















శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు గారు ఒక వ్యక్తి కాదు. ఒక మహా సంస్థ. తన తండ్రిగారైన కీ॥శే॥ శ్రీ వెలగపూడి రామకృష్ణగారు నెలకొల్పిన కె.సి.పి. సంస్థను శాఖోపశాఖలుగా విస్తరింపజేసి, కె.సి.పి. గ్రూపు సంస్థల ఛైర్మన్‌గా తన ప్రతిభా పాటవాలతో, దూరదృష్టితో సంస్థ సర్వతోముఖాభివృద్ధికి విశేష కృషి చేశారు. భారత పారిశ్రామిక, వాణిజ్యరంగాలలో తనదైన ముద్ర వేశారు.

1937వ సంవత్సరం డిసెంబర్ 27వ తేదీన శ్రీ వెలగపూడి రామకృష్ణ, శ్రీమతి దుర్గాంబ దంపతులకు మూడవ సంతానంగా జన్మించిన శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తుగారు (వి.ఎల్. దత్‌గా ప్రసిద్ధి) లండన్‌లోని 'బిజినెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో' ఉన్నత విద్యనభ్యసించారు. శ్రీ వి.ఎల్.దత్తు గారికి ఒక సోదరుడు శ్రీ వి.యం.రావు గారు, ఒక సోదరి శ్రీమతి రాజేశ్వరమ్మ గారు వున్నారు. శ్రీ వి.ఎల్.దత్తు గారి సహధర్మచారిణి అయిన శ్రీమతి వి.ఎల్. ఇందిరాదత్తు గారు ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట తాలూకా ముక్త్యాల జమీందారు అయిన శ్రీ రాజా వాసిరెడ్డి రామ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాదు గారి పెద్ద కుమార్తె. శ్రీ దత్తు దంపతుల ఏకైక కుమార్తె శ్రీమతి కవితా దత్ - అల్లుడు శ్రీ రవి చిట్టూరి - ఒక మనవరాలు కుమారి శివాని.

దత్తు గారి తండ్రిగారైన శ్రీ వెలగపూడి రామకృష్ణ గారు 1958వ సంవత్సరంలో నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన మాచర్ల (గుంటూరు జిల్లా) కె.సి.పి. సిమెంటు కర్మాగారం నిర్వహణ బాధ్యతలను 1966 నుండి శ్రీ వి.ఎల్.దత్తు గారు చూస్తున్నారు. కె.సి.పి. లిమిటెడ్ సంస్థ సిమెంట్ తయారీతో పాటు చక్కెర, స్టీల్, రక్షణ, స్పేస్, అణు సంబంధ ఉత్పత్తులను, సౌర, పవన విద్యుదుత్పత్తి మరియు అధునాతన టెక్నాలజీతో కూడిన హెవీ ఇండస్ట్రియల్ యంత్రాలను తయారు చేయడంలో ప్రత్యేకతను చాటుకుంది. వియత్నాం దేశంలో కూడా ఆ దేశ ప్రభుత్వ భాగస్వామ్యంతో 'కెసిపి-వియత్నాం ఇండస్ట్రీస్' పేరున రెండు షుగర్ ప్లాంట్లను నిర్వహిస్తున్న కె.సి.పి. సంస్థ చక్కెర ఉత్పత్తిలో, భారతదేశ పారిశ్రామిక ప్రగతిలో ప్రత్యేక ఒరవడిని తీసుకొని వచ్చింది.

భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పారిశ్రామిక, వాణిజ్యాభివృద్ధి సంస్థ అయిన ఫిక్కీకి (FICCI - Federation of Indian Chambers of Commerce and Industry) 1990-91లో వైస్ ప్రెసిడెంట్‌గా, 1991-92లో ప్రెసిడెంట్‌గా బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించిన ప్రతిభాశాలి డాక్టర్ వి.ఎల్. దత్తు గారు. అంతేగాక వివిధ పబ్లిక్ సెక్టార్ కంపెనీలైన ఎయిర్ ఇండియా లిమిటెడ్, ఇండియన్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ బోర్డుల్లోనూ సేవలందించారు. డిసియం శ్రీరామ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సలోరా ఇంటర్నేషనల్ లిమిటెడ్ బోర్డుల్లోనూ ఎనలేని సేవలందించారు. ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్, ఏసీసీ ఇండియా, ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండియన్ షుగర్ మిల్స్ అసోసియేషన్ (ఇస్మా), సిమెంట్ మ్యాన్‌ఫ్యాక్చరర్స్ అసోసియేషన్, ఆంధ్రా చాంబర్ ఆఫ్ కామర్స్ వంటి అనేక పారిశ్రామిక, వాణిజ్య మండళ్ళకు అధ్యక్షులుగా శ్రీ వి.ఎల్. దత్తు గారు సేవలందించడం విశేషం. 1998-2007 మధ్యకాలంలో ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ ఇంటర్నేషనల్ పాలసీ - ప్యారీస్, ఫ్రాన్స్‌లో ఐసీసీ కమీషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు.

వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో ఉపాధి అవకాశాల కల్పన, పారిశ్రామికంగా ప్రగతి సాధించడంలో కెసిపి సంస్థల ఛైర్మన్ శ్రీ వెలగపూడి లక్ష్మణదత్ గారు ఎంతో కృషి చేశారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపును సాధించారు. శ్రీ వి.ఎల్. దత్ గారు మృతిచెందారనే సమాచారం తెలుసుకొని గుంటూరు జిల్లావాసులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఏడు దశాబ్దాల క్రితం నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణ సమయంలో, ఎంతో వెనుకబడిన పల్నాడు ప్రాంతం మాచర్లలో శ్రీ వి.ఎల్. దత్ గారి తండ్రిగారైన శ్రీ వెలగపూడి రామకృష్ణ గారు











HUÂN CHƯƠNG HỮU NGHỊ
VÀ CHÚC MỪNG VẬN HÀNH THÀNH CÔNG NHÀ MÁY ĐIỆN SINH KH
NHÀ MÁY ĐƯỜNG SƠN HÒA 8,000 TẤN MÍA / NGÀY


eration of
Chambers
64TH








SRI VELAGAPUDI DURGAMBA
SIDDHARTHA LAW COLLEGE
SRI V. L. DUTT


65TH
NNUAL
ESSION




ఆనాడు శ్రీ రామకృష్ణగారు వేసిన పునాదిరాయి పల్నాడు ప్రాంతానికి ప్రత్యేకతను తీసుకువచ్చిందనే చెప్పాలి. 1966లో శ్రీ వెలగపూడి రామకృష్ణ గారి మృతి తరువాత కెసిపి సంస్థల బాధ్యతలను శ్రీ వి.ఎల్. దత్ గారు భుజాలకెత్తుకున్నారు. మద్రాసులోని కెసిపి వర్కుషాపుతో పాటు, కృష్ణా జిల్లా ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ, మాచర్ల కెసిపి సిమెంటు కర్మాగారం పర్యవేక్షణ బాధ్యతలను ఆయనే చూశారు. మరోవైపు కృష్ణా జిల్లా జగ్గయ్యపేట దగ్గర ముక్త్యాల గ్రామంలో మరొక అధునాతన సిమెంటు కర్మాగారం స్థాపించి, ఆ ప్రాంతంలో ఎంతో మంది నిరుద్యోగులకు వెలుగు చూపించిన ఘనత ఆయనదే. మాచర్ల పట్టణంలో గతంలో సున్నపురాయి నిక్షేపాల కోసం వినియోగించిన క్వారీని పట్టణ ప్రజల కోసం ప్రభుత్వానికి అందజేశారు. ప్రస్తుతం 80వేల జనాభా ఉన్న మాచర్ల పట్టణానికి ఈ క్వారీ ప్రధాన జలవనరుగా మారింది. నాగార్జునసాగర్ నుంచి కుడి కాలువ ద్వారా వచ్చే కృష్ణా జలాలతో క్వారీని నింపి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పురపాలక శాఖ అధికారులు వినియోగిస్తున్నారు. మాచర్ల పట్టణంలో రద్దీ ఎక్కువగా వుండే రామా టాకీస్ వీధిలో సిమెంటు రహదారి కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో జన్మభూమి పథకంలో భాగంగా ప్రజల వాటా కింద నిధులను కెసిపి సంస్థ సమకూర్చింది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, పాల ఉత్పత్తులు, వాణిజ్య పంటల కోసం పరిశ్రమల స్థాపనలో శ్రీ వి.ఎల్.దత్తుగారు కీలకపాత్ర పోషించారు.

కె.సి.పి. సంస్థ ద్వారా వేలాది కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నాయి. వి.ఎల్. దత్ గారి మృతి కెసిపి ఉద్యోగవర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. కెసిపి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలకు సెలవు ప్రకటించారు. పాఠశాల విద్యార్థులు శ్రీ వి.ఎల్. దత్తు గారి చిత్రపటానికి నివాళులర్పించారు.

దేశ, విదేశాల్లో అనేక గౌరవాలు, సత్కారాలు అందుకున్నారు శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు గారు. గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, విద్య, పరిశ్రమల స్థాపనకు చేసిన విశేష కృషికిగాను 1991లో ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జున యూనివర్శిటీ నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. 2001 నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక, పుదుచ్చేరిల్లో 'రిపబ్లిక్ ఆఫ్ టర్కీ' రాయబారిగానూ వ్యవహరించారు. 'సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం' దేశాధ్యక్షుడు డాక్టర్ వి.ఎల్. దత్తు గారిని 'మెడల్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్' అవార్డుతో ఘనంగా సత్కరించారు. నాయుడమ్మ మెమోరియల్ సైన్స్ ఫౌండేషన్, ది ఇండియన్ ఎడ్యుకేషనల్ ట్రస్టు, కార్డియాక్ మెడికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్












అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌లలో శ్రీ వి.ఎల్.దత్ గారు చురుగ్గా పనిచేశారు. శ్రీ వి.ఎల్. దత్తుగారు ప్రపంచ తెలుగు సమాఖ్యకు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి, ప్రపంచవ్యాప్తంగా వున్న అనేక తెలుగు సంఘాలను ఒకే వేదికపైకి చేర్చి తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి, ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతి కీర్తిని ఇనుమడింప జేశారు. శ్రీ వి.ఎల్. దత్తుగారి అధ్యక్షతన ప్రపంచ తెలుగు సమాఖ్య అంతర్జాతీయ ద్వై వార్షిక మహాసభలు హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి.

ఇంతటి ఘన చరిత కలిగిన మహనీయుడు, తెలుగు ప్రముఖుడు, పారిశ్రామికవేత్త, కెసిపి లిమిటెడ్ అధినేత అయిన డాక్టర్ వి.ఎల్. దత్తుగారి అంతిమయాత్ర 20-02-2020వ తేదీ ఉదయం 10 గంటలకు ఎగ్మూరులోని వారి స్వగృహం నుండి కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల, ఆత్మీయుల, అభిమానుల అశ్రునివాళుల మధ్య బయలుదేరి 11-30 గంటలకు చెన్నై, తిరువొత్తియూర్‌లోని కెసిపి లిమిటెడ్‌కు చెందిన హెవీ ఇంజనీరింగ్ వర్క్‌షాపు ప్రాంగణంకు చేరుకుంది. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపైన శ్రీ వి.ఎల్. దత్తు గారి పార్థివ దేహాన్ని వుంచి అశ్రునయనాల మధ్య సాగిన అంతిమ యాత్రలో వివిధ నగరాల నుండి విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రపంచ తెలుగు సమాఖ్య సభ్యులు, అనేకమంది తెలుగు ప్రముఖులు, కె.సి.పి. లిమిటెడ్ ఉన్నతోద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆ మహనీయుని మహాప్రస్థానానికి వీడ్కోలు పలికారు.

సరిగ్గా గం॥ 12-30 ని॥ల ప్రాంతంలో తిరువొత్తియూర్, కె.సి.పి. లిమిటెడ్‌కు చెందిన శ్రీ రామకృష్ణ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో శ్రీ వి.ఎల్. దత్తుగారి తల్లిదండ్రుల సమాధుల చెంతనే శ్రీ వి.ఎల్. దత్తుగారి పార్థివ దేహానికి దహన సంస్కారాలు నిర్వహించారు. వారి ఏకైక కుమార్తె శ్రీమతి కవితాదత్ గారి చేతులమీదుగా దహన సంస్కారాలు సశాస్త్రీయంగా జరిగాయి. దహనానికి ముందు శ్రీ వి.ఎల్. దత్తు గారి పార్థివ దేహాన్ని కొంతసేపు కెసిపి ఇంజినీరింగ్ వర్క్‌షాపు



యూనిట్‌లో పూలతో, పుష్ప గుచ్ఛాలతో అలంకరించిన వేదికపై వుంచారు. కంపెనీ ఉద్యోగులు, కార్మికులు అనేక మంది వరుస క్రమంలో వచ్చి తమ శ్రేయోభిలాషి, తమకు జీవనోపాధినిచ్చిన కంపెనీ అధినేతను కడసారి దర్శించుకొని, ఘన నివాళులర్పిం చారు. పాలిటెక్నిక్ కళాశాలలోను, వి.రామకృష్ణ ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థులు, ఉపాధ్యా యులు, ఇతర సిబ్బంది డాక్టర్ వి.ఎల్.దత్తు గారి చిత్రపటానికి పుష్పాంజలులతో నివాళుల ర్పించారు. వి.ఎల్.దత్తుగారి అంతిమ యాత్రలో రాజ్యసభ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంపతులు, ఆంధ్రప్రదేశ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ ఉదయభాను గారు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు గారు, ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడి గారి కుమార్తె శ్రీమతి దీపా వెంకట్‌గారు మరియు అనేక మంది ఇతర ప్రముఖులు పాల్గొని ఆ భగవంతుడు శ్రీ వి.ఎల్. దత్తుగారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదిం చాలని ప్రార్థించారు.

కీ॥శే॥ వి.ఎల్. దత్తుగారు స్వర్గస్థులైన నాటి నుండి సరిగ్గా 13వ రోజున, అంటే 01-03-2020వ తేదీన ఎగ్మూరులోని శ్రీ వి.ఎల్.దత్తుగారి స్వగృహమందు కుటుంబ సభ్యులు డాక్టర్ వి.ఎల్. దత్తు గారి సంస్మరణార్థం 'స్మృత్యంజలి' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కీ॥శే॥ వి.ఎల్. దత్తుగారి బంధువులు, ఆత్మీయ మిత్రులు అనేక మంది విచ్చేసి తెల్లని పుష్పాలతో అలంకరించిన వేదికపై వుంచిన శ్రీ వి.ఎల్.దత్తుగారి చిత్రపటానికి గులాబీపూలు సమర్పించి ఘననివాళులర్పించారు. విచ్చేసిన బంధువులు మరియు పారిశ్రామిక, వ్యాపారరంగ మిత్రులు శ్రీ వి.ఎల్. దత్తుగారితో వారికున్న ఆత్మీయతను, అనుబంధాల్ని స్మరించుకొని పారిశ్రామిక, వ్యాపార రంగాలకు శ్రీ దత్తుగారు చేసిన సేవలను, భారతదేశ ఆర్థికాభివృద్ధిలో ఆయన కృషిని శ్లాఘిస్తూ - వి.ఎల్.దత్తు గారు చిరస్మరణీయుడని, మరపురాని మహనీయు డని కొనియాడారు. శ్రీ వి.ఎల్.దత్తుగారు తెలుగువాడిగా పుట్టడం తెలుగుజాతికి గర్వకారణం అని ప్రముఖులు పేర్కొన్నారు.

ఆరోజు విచ్చేసి కీ॥శే॥ వి.ఎల్. దత్తుగారికి శ్రద్ధాంజలి ఘటించిన ప్రముఖుల్లో భారత ఉపరాష్ట్రపతి, గౌరవనీయులు శ్రీ యం.వెంకయ్యనాయుడు గారు ఉండటం విశేషం. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి గారు, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు, మాచర్ల శాసనసభ్యులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారు, శ్రీ ఎల్.వి. ప్రసాదు గారి కుమారులు శ్రీ రమేష్ ప్రసాదు గారు, సి.పి.ఐ. పార్టీ నాయకులు శ్రీ నారాయణ గారు, సినీ సంగీత దర్శకులు శ్రీ వందేమాతరం శ్రీనివాస్ గారు, ఇంకా అనేక మంది పారిశ్రామిక ప్రముఖులు విచ్చేసి కీ॥శే॥ వి.ఎల్. దత్తు గారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

**కీ॥శే॥ వెలగపూడి లక్ష్మణ దత్తుగారి ఆత్మ ఆ పరమాత్మలో ఐక్యమైందని విశ్వసిస్తూ - శ్రీ దత్తు గారి కుటుంబ ఆదరణ పొందుతున్న వేలాది మందిలో నేనూ ఒకడిగా, ఆ కుటుంబ శ్రేయస్సును కోరుకుంటున్నాను.**

**- పి.వి. సాయి, హైదరాబాద్**








భగవద్గీత శ్లోకం:

**న జాయతే మ్రియతే వా కదాచిత్, నాయం భూత్వా భవితా వా న భూయః**

**అజో నిత్య శ్శాశ్వతోయం పురాణో, న హన్యతే హన్యమానే శరీరే.**

**భావము : ఈ ఆత్మకు పుట్టుకయు లేదు. చావును లేదు. ఒకప్పుడు ఉండుటయు, మరొకపుడు లేకుండుటయు దీనికి లేదు. జన్మలేనిది, నిత్యమైనది, శాశ్వతమైనది, నిత్యనూతనమైనది ఆత్మ. శరీరము నశించినను ఆత్మ నశించదు.**

# డాక్టర్ వి.ఎల్. దత్తు గారి గురించి

- శారదామాయి చిరుమామిళ్ళ

**భారతదేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తగా, కె.సి.పి. గ్రూపు సంస్థల అధినేతగా, ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షులుగా, ఫిక్కీ అధ్యక్షులుగా, ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్, సిమెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ మరియు ఇండియన్ షుగర్‌మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగాను తమదైన శైలిలో సేవలందించిన విద్యావేత్త, వితరణశీలి, ఉదార స్వభావులు డాక్టర్ వెలగపూడి లక్ష్మణ దత్తు గారు.**

విద్యా, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో తమ వినూత్న ఆలోచనా సరళితో కొత్త ఒరవడికి నాంది పలికిన దత్తు గారి కృషికి గుర్తింపుగా 1991వ సంవత్సరంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 'డి.లిట్' పురస్కారాన్ని అందజేయగా, వియత్నాంతో స్నేహబంధాల పటిష్టతకు పాటుపడినందుకు గాను ఆ దేశాధ్యక్షుడి ప్రశంసాపూర్వక పురస్కారాన్ని అందుకున్నారు.

నాయుడమ్మ సైన్స్ ఫౌండేషన్, కార్డియాక్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్, సిద్ధార్థ అకాడమీ ట్రస్టు తదితర సంస్థలకు తమ సలహాలను, సూచనలను యివ్వటమే కాకుండా, కొన్నింటికి ఆర్థికంగా వెసులుబాటుని కల్పించడంలో ముందున్నారు. విలువలతో కూడిన విద్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిన దత్తుగారు, ఆ కోణంలో యింకా అనేక విద్యాసంస్థలకు భారీగా విరాళాలను అందజేశారు. అలా చదువులమ్మ ఒడిలో, దత్తుగారి ఆశీర్వచనాలతో ఎదిగిన ఎందరో విద్యావంతులు ఈనాడు ఉన్నత స్థానాలలో నిలిచి దత్తుగారిని ఆదర్శంగా తీసుకుంటున్నారు.

భారతదేశంలో గుర్తింపు గలిగిన ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తగా, కె.సి.పి. గ్రూపు సంస్థలకు ఛైర్మన్‌గా, వారి తండ్రి గారు శ్రీ వెలగపూడి రామకృష్ణ గారు స్థాపించిన కె.సి.పి సంస్థలను సమర్థవంతంగా నిర్వహించటమేగాకుండా, ఆయా సంస్థల పురోభివృద్ధికి, విస్తృతికి ఎంతో పాటుపడ్డారు. ఉన్నత విలువలతో కూడిన వ్యాపారంతో పాటు తన కంపెనీలలో పనిచేసే కార్మికుల, ఉద్యోగుల సంక్షేమాన్ని నిరంతరం కోరుకొనే ఉదార స్వభావులు శ్రీ దత్తుగారు. కార్మికుల మరియు సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల సంక్షేమానికి, వారి పిల్లల చదువులకు తగిన ఏర్పాట్లు చేసిన సహృదయులు శ్రీ దత్తుగారు. కె.సి.పి. గ్రూపు సంస్థల ఉద్యోగుల, కార్మికుల కళ్ళల్లో సంతృప్తి, ఆనందమే తప్ప అనవానం, అసంతృప్తి ఉండకూడదనేది వి.ఎల్.దత్తు దంపతుల ఆశయం.

డాక్టర్ వి.ఎల్.దత్తుగారు పాటించిన విలువలకు, చూపిన ఆదర్శాలకు అనుగుణంగా కె.సి.పి. గ్రూపు సంస్థలను మరియు అనేక ఇతర సామాజిక, సాంస్కృతిక సంస్థలను బాధ్యతతో, సమర్థవంతంగా నిర్వహిస్తున్న దత్తుగారి సహధర్మచారిణి డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్తు గారు అభినందనీయులు.

అలాగే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, తల్లి ఆదర్శాలను పాటిస్తూ, కుటుంబ గౌరవాన్ని నిలబెడుతూ అటు వ్యాపారాభివృద్ధికి, ఇటు సామాజికాభివృద్ధికి అనునిత్యం శ్రమిస్తున్న దత్తు దంపతుల ఏకైక కుమార్తె శ్రీమతి కవితా దత్తు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి, తండ్రిని మించిన తనయురాలు కావాలని ఆకాంక్షిస్తున్నాను.



# మరపురాని మనిషి

- పి.వి. సాయి

వి.ఎల్. దత్తు గారంటే –
వెలగపూడి రామకృష్ణ గారి
ఆశయ సాధకుడు.

రామకృష్ణ గారు పాదుకొల్పిన
కె.సి.పి. మొక్కలకు మొగ్గలు తొడిగించి,
ఫలాలు పండించిన ప్రగతిశీల కర్షకుడు,
పారిశ్రామిక ప్రగతికి ప్రతినిధి.

విలువలతో కూడిన వ్యాపారానికి,
నిలువెత్తు నిదర్శనం.

ఉద్యోగస్థుల పాలిట ఉదారుడు,
కార్మిక సంక్షేమ కారుణ్యుడు,
స్నేహితులకు శ్రేయోభిలాషి,
బంధువులకు ఆత్మీయుడు,
ఆశ్రితులకు అన్నదాత,
యువపథానికి మార్గదర్శి.

దేశ, విదేశాల్లో ఉన్నత పదవులు,
బిరుదులు, సత్కారాలు
అందుకున్న భాగ్యశాలి.

విశాల భావాలకు, సాహస నిర్ణయాలకు,
మొక్కవోని దీక్షకు, కార్యదక్షతకు,
లక్షణ లక్షితుడు.

ఉదార దానాలకు చిరునామా,
దత్తుగారి జమానా.
ఆయన కీర్తి విశ్వవ్యాప్తి,
ఆయన దీప్తి యువతకు స్ఫూర్తి.

ఐశ్వర్యానికి ఇందిరావల్లభుడు,
తెలుగు వైభవానికి కవితాత్మ స్వరూపుడు,
శివానీ వారసురాలిగా వెలిసిన
వెలగపూడి వంశస్థుడు,
మమతానురాగాలు వెల్లివిరిసిన కుటుంబీకుడు.

రూపంలో నిండుతనం,
మాటల్లో గాంభీర్యం,
ఆతిథ్యంలో ఔదార్యం,
నడకలో హుందాతనం,
నడతలో నిరాడంబరత,
అరమరికలు లేని పలకరింపు,
మనసులో మంచితనం,
హృదయంలో విశాలత్వం,
వెరశి, మూర్తీభవించిన మానవతావాది,
కలకాలం నిలిచిపోయే నిధి,
తరతరాలకు తరగని పెన్నిధి.

వెలకట్టలేని మన వెలగపూడి, మహామనీషి,
పది కాలాలు గుర్తుండే,
మరపురాని మనిషి.

Telugu Charitha (Quarterly Journal)
January - June 2020

REGISTERED WITH REGISTRAR OF NEWS PAPERS FOR INDIA RNI NO. TNBIL/2008/25/08
Annual Subscription Rs. 60/-
RNI TC: No. TN BIL 02848 / 20.11.2007

## ది కెసిపి లిమిటెడ్ సీఎండీగా

# డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్తు గారు



ది కెసిపి లిమిటెడ్ కంపెనీకి కొత్త ఛైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టరుగా డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్తు గారు నియమితులయ్యారు. పారిశ్రామిక రంగంలోనే కాకుండా తెలుగు భాషా, సాంస్కృతిక వికాసానికి కృషి చేస్తున్న డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్తు గారు ప్రపంచ తెలుగు సమాఖ్యకు అధ్యక్షురాలిగా మరియు ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్‌కు అధ్యక్షురాలిగాను కొనసాగుతున్నారు.

# ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో కరోనా నియంత్రణ మరియు సేవా కార్యక్రమాలు



కోవిడ్-19 తీవ్రత ఎక్కువగా ఉన్న చెన్నై, రాయపురం ప్రాంతంలోని ఆర్‌ఎస్‌ఆర్‌ఎం హాస్పిటల్‌కు సానిటైజర్ బాటిల్స్‌తో కూడిన 50 స్టాండులను కరోనా నియంత్రణ చర్యల్లో భాగంగా విరాళంగా అందజేయడం జరిగింది. ప్రపంచ తెలుగు సమాఖ్య సభ్యులు శ్రీమతి సురేఖా మోహన్‌దాస్, ప్రమీలా ఆనంద్, శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతి దేవసేన, శ్రీ జి.వి.రావు, సురేష్‌బాబు, సీతాప్రసాద్, ఎ.ఎం. శంకర్, శ్రీమతి పార్వతి ఘంటసాల మున్నగు వారు ఈ కార్యక్రమానికి ఆర్థిక విరాళాలు అందజేసి సహకరించారు.



చెన్నై, ఎగ్మూరులోని ప్రసూతి హాస్పిటల్‌కు ప్రపంచ తెలుగు సమాఖ్య 10 ఆక్సీమీటర్లను అందజేసింది. సమాఖ్య సభ్యురాలు శ్రీమతి తాతినేని జయశ్రీ గారు వీటి ఖరీదును విరాళంగా అందించారు.



చెన్నై, పెరుంబాక్కం ఏరియాలో సుమారు 100కుపైగా కరోనా బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేసి ప్రపంచ తెలుగు సమాఖ్య తన ఔదార్యాన్ని చాటుకుంది.